# దాగిన మమత

రచన: మార్గాన మహేశ

ప్రకృతి కారుచీకటి చీర కట్టుకుంది. ఆ నలుపు చీరెను తెలుపుగా మార్చటానికి ప్రయత్నిస్తున్నాయి పట్నంలోని లైట్లు. 'ఓహో, నా దగ్గర మీ రవనగా నెంత' అంటూ వికటాట్టహాసం చేస్తుంది చీకటి.

వేణు టేబుల్ ముందు కూర్చున్నాడు. చేతిలో ఏ పుస్తకం ఉందో కూడా అతనికే తెలీదు. వెలుగుతూన్న టేబులు లైటును ఆర్పేశాడు. ఎంత ప్రయత్నించినా పుస్తకంపై మనస్సు లగ్నం చేయలేకపోయాడు. కిటికీ తలుపులు పూర్తిగా తెరిచాడు. అంతా చీకటి. అతని మనస్సులో ఆలోచనలకు అంతం ఉండటం లేదు. మనస్సులో ఉన్న కోపంవలన ముఖం ఎర్రబడింది. ఆ ముఖంలో శాంతి, సహనం అన్న రేఖలు ఎంత వెదికినా కానరావు. రౌద్రరేఖలు మాత్రమే అతని ముఖం నిండా అలుముకొన్నాయి.

'హుఁ!...ఎంత గర్వం ఈ గర్వాన్ని అణచకపోతే నేను వేణునే కాదు. కాస్తంత అందంగా ఉంటే చాలు ఈ ఆడాళ్ళకు ఎక్కడలేని గర్వం వచ్చేస్తుంది. ఏం!... నాకేం తక్కువని-అందంగా లేనా, చదువు లేదా, అల్లరిగా ప్రవర్తిస్తానా? ఎందుకా పద్మకు అంత గర్వం? నేనంటే ఆమె కెందుకంత కోపం?' అలా మదన పడుతూ పద్మ విముఖతకు కారణాలు వెదుక్కుంటూంది వేణు మనస్సు.

(ముందు పేజీ తరువాయి)

ఈ కఠోరకల్మష జీవుల ఆర్తనాధాలమధ్య-
కుళ్ళి కుళ్ళి ఏడుస్తున్న నా స్వరం ఎక్కడ
వినబడుతుంది?
ఈ ప్రళయ భయంకర సంద్రపుటలలమధ్య-
రెపరెప లాడుతున్న నా జీవనజ్యోతి యింకెంత సేపు
వెలుగుతుంది?
ఈ చండప్రచండ తుఫానుగాలుల బీభత్సానికి-
తూలి తూలి తేలిపోతున్న నా ఎముకల గూడుకు
యిక శాశ్వత విశ్రాంతే!

'యూ డర్టీ ఫూల్' అన్న ఆ నోటితోనే 'వేణూ! నీవు లేకపోతే నేను బ్రతకలేను' అని అనిపించకపోతే ఈ వేణు చవటే అని ఒక ప్రతినపట్టాడు. ఆత్మాభిమానం దెబ్బతిన్న వేణుకు పౌరుషం అధికమైంది. జరిగిన విషయం మళ్ళీ కళ్ళముందు ప్రత్యక్షమైంది.

'ఒరే కృష్ణా, మన మిసెస్ వేణు వెళ్ళిపోతూందిరా'

'ఎవర్రా, సింగల్‌గా వెళ్లిపోతూంది ఆ అమ్మాయేనేంటి?... ఒరే వేణూ కంగ్రాట్స్‌రా. యు ఆర్ ఎ లక్కీ ఫెలోరా, పార్టీ ఎప్పుడ్రా వేణూ?' కృష్ణగాడి అతిశయోక్తులు.

'యేంరా మధూ, ఒళ్లు దగ్గరుంచుకొనే మాట్లాడుతున్నావురా? ఆ అమ్మాయితో పరిచయమైనా ఐందిరా? ఆ అమ్మాయితో...అదో...పద్మతో ఎలాగైనా పరిచయం చేసుకోవాలనుకుందిరా' అన్నాను, ఆ మాత్రం దానికి ఎంత కల్పించార్రా ఫూల్స్!'

'నీ ఫ్యూచరు చెప్పాం గురూ,' 'అడక్కుండా చెప్పినందుకు అభినందించాల్సింది పోయి అపార్థం చేసుకుంటావేంటోయ్ వేణూ-' స్నేహితుల మామ్మూలు ధోరణి.

'వేణూ, ఇంకెంత దూరం ఇలా వెనకాలే వెళ్ళడం. ఈవేళ ఎలాగైనా నువ్వు పద్మతో మాట్లాడేయాలి' మధుగాడి సలహా.

'ఔను మాట్లాడాలి, మాట్లాడాలను కోవడం తప్పు కాదుగా, ఆమెను చూసినప్పుడే స్నేహం చెయ్యాలనిపించింది. నాలో ఎలాంటి దురుద్దేశం లేనప్పుడు భయపడటం ఎందుకు? ఆడవాళ్ళతో కూడా సరదాగా ఉండాలనుకుంటారు ఎంతో మంది. అలాంటి వాళ్ళలో నేనొకణ్ణి. స్నేహం చెయ్యడానికి కారణం అవుసరం లేదుగా, అలాంటప్పుడు మాట్లాడడానికే ఇంతగా ఆలోచించడం ఎందుకు?' అనుకున్నాడు వేణు.

వాళ్ళకు పదడుగుల దూరంలో నడుస్తూంది పద్మ. పద్మకు దగ్గరగా వెళ్లాడు వేణు, పద్మశ్రీ ప్రక్కనే నడుస్తున్నాడు. పద్మ మాత్రం కొంచెం దూరంగా తొలగింది. వేణు మొదలు పెట్టాడు.

'మేడమ్, మీతో ఫ్రెండ్‌షిప్ చేసుకుందామనుకుంటున్నానండీ... మీ పేరు తెలుసుకోవచ్చా!'

'షటప్ యూ డర్టీ ఫూల్' అని ఆశీర్వదించి నడక వేగం హెచ్చించింది పద్మ. వేణు మొగం తెల్లబడింది. ఆమె వెళ్ళిన వేపే ఒక క్షణం చూశాడు. స్నేహితులు చుట్టూ చేరారు. గొప్ప అవమానాన్ని పొందిన వేణును ఓదార్చసాగారు:

'ఎంత పొగర్రా దానికి'

'ఇంకా నయంగురూ, ఒక స్లాప్ కూడా ఇస్తుందేమో అనుకున్నా'

'దీనికి ప్రతీకారం చేయకుండా వదిలిపెట్ట కూడదు

'వేణూ ఈ మాత్రం దానికే విచారించకు. రేపు కాలేజీకి రాక ఎక్కడికి పోతుందిరా?'

అలా అవమానంతో ఇంటికి చేరాడు వేణు. వచ్చిన దగ్గరినుండి అవే ఆలోచనలు.

టైం చూచుకున్నాడు. పన్నెండుర కావలిస్తోంది. ఆలోచనలకు ఫుల్ స్టాప్ పెట్టటానికి ప్రయత్నిస్తూ నిద్ర కుపక్రమించాడు.

ఉదయం తొమ్మిదింటికే బయలుదేరాడు వేణు, పద్మ ఇంటివేపుగా వెళ్ళాడు. 'ఎందుకు?' అని అడిగితే అతనికే తెలీదు సమాధానం. ఏదో చెయ్యాలి. అంతే వేణుకు తెలిసినది.

పద్మ ఇంటిదగ్గరకు చేరాడు. అదే సమయంలో కాలేజీకి బయలు దేరుతూంది పద్మ, ద్వారం దగ్గరకొచ్చి ఆగిపోయింది. ఆమె వెనుక ఎవరో ఉన్నారు. ఆవిడ పద్మ తల్లి పద్మ వేణును చూచింది. చిన్నగా నవ్వింది. ఆమె ఎందుకు నవ్విందో తెలియదుగాని, తనను అవమానించడానికేనని అనుకొన్నాడు వేణు. వెంటనే అతని ముఖంలోని రంగులు మారాయి. ఒక్క క్షణం కూడా ఆమె ఎదురుగా ఉండలేక పోయాడు, ఎందుకు వచ్చాడో అతనికే తెలియదు కాబట్టి కాలేజీకి బయలుదేరాడు. వేగం ద[illegible]ంతటిదే ఎక్కువైంది.

స్వతహాగా వేణు చాలా మంచివాడు. అప్పటివరకూ ఏ ఆడపిల్లతోనూ మాట్లాడలేదు. ఆ అవుసరం కూడా రాలేదు: వేణుకు ఉన్నవారు ఇద్దరూ తమ్ముళ్లే అంటే చెల్లెళ్ళు గాని, అక్కలు గాని లేరన్నమాట. అంచేత గాబోలు ఆడపిల్లలతో స్నేహం చేద్దామనుకున్నాడు. అలాంటి సమయంలోనే పద్మ కనిపించింది. ఏమీ అవుసరం లేకపోయినా తనంతట తానే వెళ్ళి మాట్లాడడాన్ని ఇష్టపడలేదు. తన ఉద్దేశాన్ని మధుకు తెలియపరిచాడు. అతని మాటలు విన్న మధు నవ్వకుండా ఉండలేకపోయాడు. వేణును తన స్నేహితులకు పరిచయం చేశాడు. వాళ్ళ ప్రోత్సాహమే అవమానానికి కారణమైంది.

కాలేజికి చేరుకున్నాడు వేణు. స్వాగతం చెప్పారు స్నేహితులు. వాళ్ళ పరామర్శలిలా సాగాయి: 'ఎలాగైతేనేం సాధించావన్న మాట'

'గట్టివాడవే నోయ్ వేణూ!'


'వెంట బెట్టుకొనే వచ్చావు, ఘటికుడవే నోయ్!'

వేణుకు వాళ్లు ఏం మాట్లాడుతున్నారో అర్థం కాలేదు. 'అసలు వీళ్ళ ఉద్దేశం ఏమిటి' అనుకున్నాడు. మామ్మూలుగా వెనక్కి తిరిగి చూశాడు.


'పద్మ'!!_'ఐతే ఈమె నా వెనుకనే వచ్చిందన్న మాట!' అనుకున్నాడు.

జరిగిన విషయం వాళ్ళకు తెలియబర్చాడు...అంతా విన్న మధు 'ఏంటి గురూ, వెనకాలే వచ్చింది కదా మొహంమీద అడిగేస్తే వదిలిపోయేది కదూ?.' కాని

ఎలెన్
మోటార్లు
మరియు
పంపులు



*Manufacturers of:—*
* Single Phase Motors.
* 3 Phase Motors
* Centrifugal Pumps.
and
* Domestic Pumps.
* Domestic Mono Block.



*For Particulars:—*
**ELLEN INDUSTRIES**
**Peelamedu : : Coimbatore 4.**
: బ్రాంచి :
ఎలెన్ ఇండస్ట్రీస్
7-8-177, ఘన్‌మండి
సికిందరాబాదు-3, (ఎ.పి.)

పద్మ, తన వెనుకనే వస్తున్నట్లు వేణుకేం తెలుసు? అసలు అతడీ 'మెటీరియల్ వరల్డ్'లో నుంటేగా! ఆలోచనల్లో తేలియాడుతున్నాడాయె!

మరుసటి రోజుకి కాలేజి గోడలమీద 'టాక్ మీనాట్ - పద్మ' అన్న చిన్న సైజు బోర్డులు వెలశాయి. కన్పించినప్పుడల్లా వాక్యాలను విసరటం అలవాటై పోయింది.

నెలరోజులు గడిచాయి. వేణు మళ్ళీ మాట్లాడటానికి ప్రయత్నించలేదు, వేణు స్నేహితులకు చిన్న ధూమరు అందింది. పద్మకు వివాహం నిశ్చయమైందని, ఫ్రెండ్స్ అంతా కాన్ఫరెన్స్ ఏర్పరిచారు. పద్మ వివాహం ఎలాగైనా చెడగొట్టాలనేదే రిసొల్యూషన్ తీసుకున్నారు. వేణు కూడా అందులో ఒక మెంబరే-కాని ఎవ్వరూ అతని ఉద్దేశ[illegible] అడగలేదు. వేణు వాళ్ళ నిర్ణయాన్ని ఎదురు చెప్పలేదు. 'తప్పకుండా ఈ వివాహం చెడగొట్టాలి' అనీ అనలేదు. వేణుకు యేం చెయ్యటానికీ తోచలేదు. అతని మనస్సులో ఆలోచనలు చోటుచేసుకున్నాయి. 'పద్మ చేసిన నేరమేంటి? అని ప్రశ్నిస్తోంది మనస్సు. 'మేనర్లెస్‌గా ప్రవర్తించడం నేరం' అని సమాధానం చెప్తున్నాడు. వెంటనే మళ్ళీ నిలదీసింది మనస్సు' నీదృష్టిలో అది నేరం అవ్వొచ్చు, పోనీ, నేరమే అనుకుందాం ఆమె చేసిన ఆ చిన్న నేరానికి ఇదా మీరు విధించబోయే శిక్ష!' వేణు ఈ ప్రశ్నకు సమాధానం చెప్పలేక పోతున్నాడు. తాము చేస్తున్నది అన్యాయం. ఆమెను ఒక చిన్న కారణంగా కాలేజీలో అందరికీ నోటెడ్ అయ్యేట్లు చేశారు. చూసిన వాళ్ళందరూ ఎగతాళి చేసేట్లు చేశారు. ఇప్పుడామె జీవితాన్ని నాశనం చేయటానికి ప్రయత్నిస్తున్నారు. చేస్తున్న తప్పును గుర్తించాడు. వేణు స్నేహితులకు చెప్దామనుకున్నాడు, ఇక ఆ ప్రయత్నాలు మానేయమని. కాని ఏం లాభం? అప్పటికే ఒకటీ రెండూ కాదు, షుమారు ఐదు ఆకాశరామన్న ఉత్తరాలు వెళ్లాయి. పెండ్లికొడుక్కే కాదు, అతని తండ్రికి, ఇంకా వాళ్ళ వాళ్ళందరికీ తలో ఉత్తరం వెళ్ళింది. కుట్రదారులు రిజల్టు కోసం అమితోత్సాహంతో ఎదురు చూస్తున్నారు.

వేణుకు ఆ స్నేహితులంటే అసహ్యం వేసింది. రోజంతా వాళ్ళతో తిరిగేవాడు ఒకప్పుడు కాని వాళ్ళను రోజుకోసారి కూడా కలవలేక పోతున్నాడు. ఆలోచించలేక మనస్సు మొద్దు బారిపోతూండేది. పద్మ వివాహం నిర్విఘ్నంగా జరగాలనీ దేవుళ్ళందరికీ మొరపెట్టుకున్నాడు. అంతకు మించిన కోరిక లేవీ లేవాతనికి.

ఆ రోజు కాలేజికి వెళ్తే తెలిసింది వేణుకు, దైవం తన మొరనాలింప ఉండటంవల్ల మర్చిపోగలిగేది, కాని ఇల్లు కాలేజిని మించి పోయింది. ఏమిటీ కల్యా పరీక్ష? దేనికీ ప్రశ్నల పరంపరలు? ఆ ప్రశ్నలకు సమాధానం చెప్పాలన్న జ్ఞానం నశించింది పద్మలో. నెమ్మదిగా తన గదిలోనికి వెళ్లిపోయింది. అదే సమయంలో ఇంకోక ఆజ్ఞ 'రేపటినుండి కాలేజికి వెళ్లటానికి వీల్లేదు.' పద్మ ఆ ఆజ్ఞను విని విచారించలేదు. పైగా సంతోషించింది. మరునాటినుండి పద్మ కాలేజికి వెళ్లటం మానేసింది.

విషయాలన్నీ వివులంగా తెలు[illegible]కున్న వేణు వారం రోజులవరకూ కాలేజికి వెళ్ళలేదు. ఒక అమాయకురాలి జీవితాన్ని నాశనం చేశానన్న బాధ అతనిలో పేరుకు పోయింది. రోజంతా అవే ఆలోచనలు పద్మ ఇంటికి వెళ్లి క్షమాపణ చెప్పుకొందామనుకున్నాడు. కాని ఎందుకో వెళ్ళలేక పోయాడు. ఆ విషయాన్ని మర్చిపోవటానికి అతడు చేస్తున్న ప్రయత్నాలు ఫలించలేదు.

వేణు కాలేజికి రావడం లేదేమో! అని మిత్రులంతా వేణు గదికి వేంచేశారు. అతను రానని ఎంత మొత్తుకున్నా వినక సినిమాకు లాక్కుపోయారు.

వెళ్ళడం కొంచెం ఆలస్యం అవ్వడంచేత సినిమా ప్రారంభించేశారు. చీకటిగా ఉండటంచేత అందరూ ముందు సీట్లలో కూర్చున్నారు.

ఇంటర్వెల్ ఐంది. లైట్లు వెలిగాయి. అందరి కళ్ళూ ఒకే ప్రక్క ఆకర్షింపబడ్డాయి. ఆ దృష్టులను ఆకర్షించు వకూ వ్యక్తి పద్మ. ఆమె లేచి పైకివెళ్తూంది. పద్మ ఒంటరిగానే వచ్చినట్లు పసిగట్టేశారు వేణు వేణు మిత్రులంతా. వేణుకు కూడా ఈ విషయం తెలిసింది. అందరిలా అతను ఎగిరి గంతెయ్యలేదు. రెండు చేతుల్లోకి తలను తీసుకొని మౌనంగా ఉండిపోయాడు. మళ్ళీ వేణు తలెత్తేసరికి—పద్మ లోపలికి రావటానికి మెట్లెక్కుతూంది. అప్పటివరకూ మెట్ల వద్దనే నిల్చున్న సత్యం గబగబా మెట్లు దిగాడు. మామూలుగా కాదు, పద్మమీద పడిపోయేంత జోరుగా. కాని ఆమె ప్రక్కకు తప్పుకోవడం వల్ల సత్యం భుజం మాత్రం పద్మ భుజానికి తగిలింది. వెంటనే పద్మ వెను తిరిగి వెళ్లిపోయింది. మధుగాడు కూడా అదే ప్రయత్నంలో నున్నాడు. కాని వాడి ప్రయత్నం ఫలించక పూర్వమే వెళ్లిపోయింది పద్మ. ఆ దృశ్యాన్ని చూచిన వేణుకు కళ్లు చెమ్మగిల్లాయి. అప్పటికిగాని తెలియలేదు తన స్నేహితుల పూర్తి వివరాలు. 'వీళ్ళకిదో హాబీ అన్నమాట' అనుకున్నాడు. అసహ్యించుకొన్నాడు. అందరూ లోపలికొచ్చి ఎవరిసీట్లలో వాళ్లు కూర్చున్నారు. కాని వేణు లేచి నిలబడ్డాడు. మళ్ళీవస్తాడుగా అనుకున్నారు స్నేహితులు కాని వేణూ తనరూంకు చేరుకున్నాడు,

మరుసటి రోజు కాలేజీకి వెళ్ళాడు వేణు, స్నేహితులెవ్వరితోనూ సరిగ్గా మాట్లాడలేదు. మధ్యాహ్నం ఆఖరి పీరియడ్ జరుగుతోంది. 'ఈ క్లాస్‌లో వేణూ ఎవరండీ?' అంటూ పోష్టుమన్ వచ్చాడు. అతడిచ్చిన రిజిస్ట్రీ కవరు తీసుకొని గదికి చేరుకున్నాడు. కవరు తెరిచాడు. ముత్యాల్లాంటి అక్షరాలు ఇంత పెద్ద ఉత్తరం ఎక్కడి నుండి చెప్మా! అని ఆశ్చర్యపోయాడు. చదవడం ప్రారంభించాడు.

'వేణూగారికి—'

'నన్నెవరూ ఇలా సంబోధించరే! వ్రాసిన వాళ్ళెవరైయుంటారు?' అనుకున్నాడు.

'నా కన్నీటి నివేదికను చదివే ఓపిక మీకు లేకపోయినా సరే, దయచేసి నాగూర్చి ఒక్కసారి, ఒక్కసారి చదవండి.'

వెంటనే వేణూ మనస్సులో మెదిలింది పద్మ. తన ఊహ సరైనదే అనుకున్నాడు, చదవడం ప్రారంభించాడు.

'ఎప్పటినుండీ మీకీ ఉత్తరాన్ని వ్రాద్దామనుకుంటున్నాను. ఈనాటికి వ్రాయగలుగుతున్నాను. మీరు నన్నొక గర్వపోతుగానూ, అహంకారిగానూ ఊహించుకున్నారు. నిజమే కదూ?

మొదట్లో నాకు మీపై ఎలాంటి అభిప్రాయమూ లేదు. ఆవేళ మీరు నా స్నేహాన్ని కోరినప్పుడు కూడా నాకు మీ మీద ఒక అభిప్రాయం అంటూ ఏర్పడలేదు. అలా అడిగే వాళ్ళందరికీ అలానే సమాధానం చెప్పడం అలవాటైపోయింది. ఆ వేళ నేనన్న ఆ మాటలకు నిజంగా నేనెంతో బాధపడ్డాను. అది [illegible]ప్పే కాదనను. ఆ తప్పును క్షమించగలరనే ఆశతోనే నేనీ ఉత్తరం వ్రాయడం మొదలు పెట్టాను.'

'క్షమించరూ' అంటూ దీనంగా ముఖం పెట్టుకొన్న పద్మ కనిపించింది వేణూకు. 'క్షమించవలసింది నేను కాదు పద్మా, ఈ దౌర్భాగ్యుడిని నీవే క్షమించాలి' అని అడిగేవాడు, ఆమె గాని ఆ క్షణంలో తనెదురుగా ఉంటే.

'నాకు సంవత్సరం నిండక పూర్వమే మా నాన్నగారు నన్నొక తండ్రిలేని దాన్నిగా చేసి వెళ్ళిపోయారు. ఆయన మిగిల్చిన పన్నెండెకరాల భూమి ఆరెకరాలయ్యేసరికి అమ్మ టైపు పరీక్ష పాసై, నాన్న చేసే ప్రైవేటు కంపెనీలోనే ఉద్యోగంలో చేరింది. మాటల్లో సానుభూతివర్షాలు కురిపించిన మా మామయ్యలు చేతల్లో సానుభూతిని వ్యక్తం చేయలేకపోయారు. తండ్రిలేని లోటు ఏమాత్రం కలుగకుండా పెంచింది అమ్మ. నిజం చెప్పాలంటే అమ్మ నాగురించే బ్రతుకుతూంది. అమ్మకు ఏదైనా



కోరికంటూ ఉంటే అది 'నా సుఖం' మాత్రమే. పదిహేను సంవత్సరాల తర్వాత అంటే రెండు సంవత్సరాలక్రితం అమ్మను ఉద్యోగం నుండి తీసేశారు. ఐనా అమ్మ అంతగా విచారించలేదు. ఎంచేతనంటే అమ్మ అప్పటికే నా గూర్చి కొంత వెనకేయ గల్గింది. పి. యు. సి. ఐన తరువాత 'ఇకచాలు' అని నేనెంత చెప్పినా వినకుండా బి. ఎ. లో జాయిన్ చేయించింది అమ్మ. ఇప్పుడు ఆ అమ్మే ఇక కాలేజికి వెళ్ళొద్దని ఆజ్ఞాపించింది. మానేశాను. ఇప్పుడు నేనుఉద్యోగం చేద్దామనుకుంటున్నాను. కాని అమ్మకు ఏమాత్రం ఇష్టంలేదు ఇది ఈపద్మ సంగ్రహ చరిత్ర. నే నీవేళ మా అమ్మ చెప్పిన వెంటనే కాలేజి మానేశానంటే అది ఎందుకో మీకు తెలిసే యుంటుంది. మీ స్నేహితుల నేమైనా అంటే మీకు కోపంరావచ్చు

'ఛి ఛీ వీళ్ళా నాస్నేహితులు'-పొరబడావుపద్మానీవు. అనేవాడు వాళ్ళే స్నేహితులని పొరబడినవేణూ.

ఇప్పటికైనా మీరు వాళ్ళ సంగతి గ్రహించే ఉంటారు. వాళ్ళు, మీకు తెలీదేమో, మా పాలిట రాక్షసులు. వాళ్లు చేసే అత్యాచారాలకు అంతుండడంలేదు. నాకు తెలుసు. మీరు వాళ్ళతో కలవలేరు. వాళ్ళు నన్ను పిలవని పేరంటూ లేదు. కాని, మీరు ఒక్కసారి కూడా అలా పిలవలేకపోయారు. మీ రొక్కసారి నాతో మాట్లాట్టానికి ప్రయత్నించారు గాని, నే నెన్నిసార్లు మీతో మాట్లాట్టానికి ప్రయత్నించానో నాకే తెలి తెలియదు. నన్ను చూచిన వెంటనే మీరు మోహం దించుకొని వెళ్ళిపోతున్నారు. మీ మొహంలో విషాదం అలుముకొంటూంది. వేగం హెచ్చించి నన్ను తప్పించుకొని పోతూండేవారు. మీ రెందుకో బాధపడుతున్నారనుకొని నా ప్రయత్నం విరమించుకొనే దాన్ని.

ఇంకొక్క విషయం నా పెళ్ళినిగూర్చి మీరేం బాధపడుతున్నారనుకొని నా ప్రయత్నం విరమించుకొనే దాన్ని.

ఇంకొక్క విషయం, నా పెళ్ళిని గూర్చి మీరేం బాధపడకండి. పుకార్లను విన్నంత మాత్రానికే నా శీలాన్ని శంకించిన ఆ మహానుభావుడితో నేను మాత్రం ఎలా కాపురం చేయగలను?

మరొక్క విషయం, వ్రాసి నా లెటరు ముగిస్తాను ఆ రోజు మీరు మా ఇంటి వేపుగా వచ్చారు. జ్ఞాపకముండే యుంటుంది. నేనదే సమయానికి కాలేజికి బయలుదేరుతున్నాను. మా అమ్మకూడా వీధి గుమ్మంవరకూ వచ్చింది. ఆ సమయంలో మీరు వచ్చారు. అమ్మ మిమ్మల్ని అదే పనిగా చూడటం మొదలుపెట్టింది. మీరు వీధి మొదట్లోకి వచ్చినదగ్గరనుండీ అలా చూస్తూనే యుంది. ఆమె అలా చూస్తూంటే నేనూరుకోలేక పోయాను.

'అమ్మా, ఏం ఆ అబ్బాయినలా చూస్తున్నావ్? అనడిగాను. నా ప్రశ్న ఆమె విన్నట్టే లేదు. రెట్టించాను. అప్పుడామె తేరుకొంది. నేను రెండుసార్లు అడిగినా ఆ ప్రశ్న అమ్మకు విన్పించనే లేదు. 'ఐతే నీకింకా విన్పించలేదన్నమాట', అని చిన్నగా నవ్వాను. మళ్ళీ అడిగాను. నాకు ఒక అన్నయ్య ఉండేవాడట. రెండు సంవత్సరాలైనా నిండక పూర్వమే హఠాత్తుగా చనిపోయాడట. ఆ తరువాత మరి రెండు సంవత్సరాలకు నేను పుట్టానట. మా అన్నయ్య మీలానే తెల్లగా, ఉంగరాల జుట్టు, సుందరని మొహంతో ఎంతో అందంగా ఉండేవాడట. అది విన్నప్పటనుండీ నేను మిమ్మల్ని అన్నయ్యగానే భావిస్తున్నాను అన్నలు లేని కొరత మీరు తీర్చగలరనే ఆశతో మిమ్మల్నెన్నోసార్లు పలుకరిద్దామనుకున్నాను. కాని అవన్నీ విఫల ప్రయత్నాలయ్యాయి. సోదరిగా మీ అభిమానాన్ని చూరగొనాలని తహతహలాడుతున్నాను. నాకూ ఒక అన్న ఉన్నాడని గర్వపడాలనుకొన్నాను. నా బాధను అర్థం చేసుకోగలరనీ, ఈ దీనురాల్ని మీ సోదరిగా స్వీకరించగలరనే నమ్మకంతోనూ మీకీ ఉత్తరం వ్రాయగలిగాను.

ఉత్తరం ముగించిన వేణూ కళ్ళల్లో రెండు కన్నీటి బిందువులు తళతళ లాడాయి. అవి హద్దులు మీరిన ఆనందానికి చిహ్నాలు. ఉత్తరం జేబులో యిరికించి. ఒక్క ఉదుటున రోడ్డుమీదికి వెళ్లి మరుక్షణంలో 'చెల్లీ' అంటూ పద్మ ఇంటిముందు నిలచాడు వేణూ.


## కథాంజలి

[చక్కని కథల మాస పత్రిక]

[స్థాపితము 1938]

విడిప్రతి ... 25 పై.

సంవత్సర చందా ... రూ 5-00

(ప్రత్యేక సంచికలతో సహా)

అన్ని హిగ్గిన్ బాథమ్స్, స్వదేశమిత్రన్ బుక్ స్టాల్స్‌లోనూ దొరకును.